మళ్లీ గెలిపించుకునే దమ్ముందా?

మొదటిపేజీ తరువాయి...

రేవంత్‌రెడ్డికి దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ప్రజాక్షేత్రంలోకి రావాలని సవాల్ చేశారు. అలా చేస్తే పార్టీ మారినవారిని ప్రజలు రాళ్లతో కాదు ఓట్లతో చంపుతారని హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్‌రెడ్డి, ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతో రోజుకో ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ వారిని బొమ్మల్లా కూర్చోబెడుతున్నారని ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ జిల్లా కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి అంగట్లో బర్లను, గొర్లను కొన్నట్టు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి తన దొడ్లో కట్టేసుకుంటున్నాడని మండిపడ్డారు. ఒక పార్టీ బీఫాంపై గెలిచి, మరో పార్టీలోకి చేరడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేర్చుకున్నదని కొందరంటున్నారని చెప్తూ, అప్పటి పరిస్థితులు వేరని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014లో బీఆర్ఎస్ పార్టీ తొలిసారి 63 సీట్లతో అధికారంలోకి వచ్చిందని, ఈ నేపథ్యంలో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని పేర్కొన్నారు. వచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ కాపాడలేకపోయింది, పరిపాలన చేతకావడం లేదు అనే విమర్శలకు ఆస్కారం ఇవ్వకూడదన్న ఉద్దేశంతో నాడు ఇతర పార్టీల్లో ఎమ్మెల్యేలుగా గెలిచినవారిని రాజ్యాంగబద్ధంగా చేర్చుకున్నామని వివరించారు. ఒక పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల్లో 2/3 వంతు మంది తమ పార్టీ లెజిస్లేటరీ విభాగాన్ని ఇతర పార్టీల ఎల్‌పీల్లో విలీనం చేసేందుకు రాజ్యాంగం అనుమతి ఇస్తుందని చెప్పారు. అదే పద్ధతిలో అప్పటి చేరికలు జరిగాయని గుర్తుచేశారు. బీఎస్పీ నుంచి ఇద్దరు సభ్యులు గెలిస్తే వారిద్దరూ బీఆర్ఎస్‌లో చేరారని ఉదహరించారు. టీడీపీ నుంచి గెలిచిన 15 మందిలో మెజార్టీ సభ్యులు, కాంగ్రెస్ నుంచి గెలిచిన 18 మందిలో 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారని వివరించారు. అప్పటి చేరికల్లో ఏ ఒక్కటీ రాజ్యాంగ విరుద్ధంగా జరగలేదని తేల్చిచెప్పారు. కానీ, రేవంత్‌రెడ్డి మాత్రం రాజ్యాంగానికి విరుద్ధంగా ఒక్కొక్క ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ బీఫాంపై గెలిచిన ఎమ్మెల్యేలు ఆ తరువాత పార్టీ మారితే రాళ్లతో కొట్టి చంపాలంటూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతోపాటు, పార్టీ బీఫాంపై గెలిచినవారు మరో పార్టీలోకి ఫిరాయిస్తే శాసనసభ సభ్యత్వం రద్దు చేస్తామంటూ రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యల వీడియోలను కూడా ఈ సందర్భంగా కేటీఆర్ ప్రదర్శించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్ చేర్చుకున్న సందర్భంలో ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. సంజయ్‌కుమార్ చేరిక పాంచ్‌న్యాయ్ సూత్రాలకు విరుద్ధమని జీవన్‌రెడ్డి పేర్కొన్న విషయాన్ని ఉదహరించారు. రేవంత్, రాహుల్, జీవన్‌రెడ్డి మాటలను విన్న తర్వాత ప్రజలు ఎవరిని రాళ్లతో కొట్టి చంపాలో నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరినా.. బీఆర్ఎస్‌కు మాత్రం ఆదరణ తగ్గలేదు. ఆయన పార్టీ మారిన తర్వాత జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఒక దశలో పద్మనాయక కల్యాణ మండపం సరిపోలేదు. చాలామంది సమావేశమంతా నేపు నిలబడే కనిపించారు. కేటీఆర్‌తోపాటు ఇతర నాయకుల ప్రసంగాలకు కార్యకర్తల నుంచి విశేష స్పందన వచ్చింది. సమావేశంలో బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మంత్రి రాజేశంగౌడ్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఓరుగంటి రమణారావు, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, రామకృష్ణారావు పాల్గొన్నారు.

హామీలపై నిలదీస్తారనే ఎమ్మెల్యేల కొనుగోళ్లు

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. 'రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదు. పింఛన్లు పెంచలేదు. వరికి రూ.500 బోనస్ ఇవ్వలేదు. బీసీలకు 42% రిజర్వేషన్ గంగలో కలిసింది. రూ.20 వేల కోట్లతో మైనార్టీల అభివృద్ధి జాడలే కుండా పోయింది. మహిళలకు నెలకు రూ.2,500 హామీ అమలు కాలేదు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత కరెంట్ వస్తున్నదా? అని ప్రశ్నిస్తూనే.. అసలు కరెంట్ ఉంటే కదా రావడానికి అని ఎద్దేవా చేశారు. అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ బీఆర్ఎస్ పని అయిపోయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల మనస్సుల్లో నుంచి పోవడమనేది సాధ్యం కాదని స్పష్టంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొన్ని చిన్నచిన్న సమస్యల వల్ల ఇబ్బంది వచ్చిందని పేర్కొన్నారు. వరుసగా రెండుసార్లు ఏ పార్టీలతోనూ పొత్తు లేకుండా బీఆర్ఎస్ పరిపాలించిందని గుర్తుచేశారు. చాలా రాష్ట్రాల్లో వరుసగా రెండోసారి అధికారంలోకి రాలేని పరిస్థితులు ఉన్నాయని, ఏపీ ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. 2014లో 63 స్థానాలు, 2018లో 88 సీట్లతో అధికారంలోకి వచ్చామని, 2023లో సైతం 39 సీట్లు గెలిచామని గుర్తుచేశారు. జుక్కల్, బోధన్ తదితర 14 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు స్వల్ప తేడాతో ఓటమి చెందడం వల్ల అధికారంలోకి రాలేకపోయామని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నాటికి దేశంలో రాజకీయాలు మారాయని, మెజార్టీ పార్టీలు ఎన్డీయే లేదంటే ఇండియా కూటమిలో చేరిపోటీ చేశాయని తెలిపారు. కొన్ని పార్టీలే రెండు కూటమిలకు దూరంగా ఉండి స్వతంత్రంగా పోటీ చేశాయని చెప్పారు. కూటమిలో ఉన్న పార్టీలు గెలిస్తే, కూటముల్లో లేనివారు దెబ్బతిన్నారని ఉదహరించారు. కేరళలో కూటమిలో లేని సీపీఎం కేవలం ఒక్క స్థానంలోనే గెలిచిందని, తమిళనాడులో కూటమిలో ఉన్న సీపీఐ రెండు సీట్లు గెలిచిందని వివరించారు. కూటమిల్లో లేని జగన్మోహన్‌రెడ్డి, నవీన్‌పట్నాయక్, బీఎస్పీ, అకాళీ శిరోదల్ పార్టీలు దెబ్బతిన్నాయని ఉదహరించారు. వాటి మాదిరిగా కూటములకు దూరంగా ఉన్న బీఆర్ఎస్ సైతం రాష్ట్రంలో కొంత ప్రతికూల ఫలితాలను నమోదు చేసుకోవాల్సిన స్థితి వచ్చిందని చెప్పారు. త్వరలోనే ప్రజలకు అన్నీ తెలుస్తాయని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి చేసే కేసీఆర్‌కు వారి మద్దతు తిరిగి ప్రారంభమవుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి పూర్వవైభవం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు.

ఎంగిలి మెతుకులకు ఆశపడే వారికి బుద్ధిచెప్పాలి

సీఎం రేవంత్‌రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి పోతున్న ఎమ్మెల్యేకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు, నాయకులకు, శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తన వియ్యంకుడి కాంట్రాక్టుల కోసం, కష్రర్ల కోసం పార్టీ మారారని విమర్శించారు. 'కవి తక్క సైతం వస్తుంది. నేనూ వస్తాను. జగిత్యాలలో గల్లీగల్లీ తిరుగుదాం. సంజయ్‌కి బుద్ధిచెబుదాం' అంటూ కేటీఆర్ కార్యకర్తలను కార్యోన్ముఖులను చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాలలో సంజయ్‌కుమార్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఒక్క ఎంపీటీసీ బీఫాం కూడా ఇవ్వనివ్వడని, సంజయ్‌ని రాజకీయంగా జీవన్‌రెడ్డి బతుకనివ్వడని పేర్కొన్నారు. సంజయ్‌కుమార్ రాజకీయ ఆత్మహత్య చేసుకున్నాడని విమర్శించారు.

కాళేశ్వరంపై విషం చిమ్మినవోళ్లు చెంపలేసుకోవాలి

కేసీఆర్ జలసంకల్పాన్ని హేళన చేసినవారు క్షమాపణ చెప్పాలి:కేటీఆర్

హైదరాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరంపై విషం చిమ్మినవారు చెంపలేసుకోవాలని, కల్పతరువులాంటి ప్రాజెక్టుపై కుట్రలు చేసినవారు తమ తప్పు ఒప్పుకొని కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. తెలంగాణకే తలమానికమైన ప్రాజెక్టును తప్పుబట్టిన వారు ముక్కు నేలకు రాయాలని సోమవారం ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. నిన్నటి దాకా మేడిగడ్డ మేడిపండు.. మరమ్మతులు అసాధ్యం.. ఇక పనికిరాదంటూ విమర్శించిన వారే, నేడు మేడిగడ్డ మరమ్మతులు పూర్తయ్యాయని చెప్తున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంతకాలం కాంగ్రెస్ చేసింది విష ప్రచారమని తేలిపోయిందని స్పష్టంచేశారు. ఏడు నెలల నుంచి కాంగ్రెస్ సర్కార్ కాలయాపన చేసిందని, చిల్లర రాజకీయం చేసిందనే విషయం ప్రజలకు తెలిసిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రిపేర్ల మాటున చేసింది చిల్లర రాజకీయమని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. 'ఇకనైనా కేసీఆర్ జల సంకల్పాన్ని హేళన చేసినవారు క్షమాపణలు చెప్పాలి. వరప్రదాయిని లాంటి ప్రాజెక్టుపై విషం చిమ్మినవారు లెంపలేసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

లోకం పోకడ

ఢిల్లీ-హైదరాబాద్ రాకపోకల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒకటి ఏర్పాటు చేసి నాకివ్వండి సార్!

వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఖమ్మం	36.0°c	26.0°c
మెదక్	34.7°c	22.3°c
ఆదిలాబాద్	34.3°c	23.2°c
మహబూబ్‌నగర్	33.0°c	25.5°c
నల్లగొండ	33.0°c	22.4°c
రంగారెడ్డి	32.2°c	21.7°c
కరీంనగర్	32.0°c	27.0°c
నిజామాబాద్	31.6°c	25.3°c
హైదరాబాద్	30.7°c	23.4°c
వరంగల్	29.0°c	24.0°c

స్థానిక సంస్థల పాలకవర్గాలు ఖాళీ

రేపటితో ముగియనున్న ఎంపీటీసీ, ఎంపీపీల పదవీకాలం

ఈనెల 4తో జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్ల కాలపరిమితి ఆఖరు

హైదరాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల పాలకవర్గాలు ఖాళీ కానున్నాయి. బుధ, గురువారాలతో పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు స్పెషల్ ఆఫీసర్ల పాలన అమల్లోకి రానుంది. దీని కోసం ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు మంగళవారం ఆదేశాలు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో 539 మంది జడ్పీటీసీ సభ్యులు, 28 మంది జడ్పీ చైర్మన్ల పదవీకాలం గురువారంతో ముగియనుంది. ములుగు, మహబూబాబాద్, కొత్తగూడెం జడ్పీ చైర్మన్ల పదవీకాలం ఆగస్టు 7న ముగుస్తుంది. స్పెషల్ ఆఫీసర్ల నియామకంపై పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించిందని సమాచారం. జిల్లా పరిషత్‌లకు కలెక్టర్లు స్పెషల్ ఆఫీసర్లుగా ఉండనున్నారని సమాచారం. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. 5817 మంది ఎంపీటీసీ సభ్యులు, 539 ఎంపీపీల పదవీ కాలం ఈనెల 3వ తేదీతో పదవీకాలం ముగియనుంది. మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించనున్నారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు నేడో, రేపో అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఇప్పటికే గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం గ్రామస్థాయిలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది.

నేడు కోర్టులో విచారణ

పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరుతూ గతంలో వేసిన కోర్టు కేసు విచారణకు మంగళవారం రానుంది. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వేసే అఫిడవిట్ కీలకంగా మారనుంది. కొత్త ప్రభుత్వం, ఎన్నికల కోడ్, తదితర కారణాలను చూపుతూ ఇప్పటి వరకు సమయం అడుగుతూ వచ్చింది. పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బీసీ రిజర్వేషన్లు ఖరారు అయితే అవే అన్ని స్థానిక సంస్థలకు వర్తిస్తాయి. కాగా, ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామంటూ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం అఫిడవిట్ దాఖలు చేసింది.

కొడంగల్ లిఫ్ట్‌కు నిధులెట్ల పెరిగాయి?

రేవంత్ ఢిల్లీ నుంచి రాష్ట్రానికి తెచ్చిందేమిటి?: మాజీ మంత్రి పొన్నాల

హైదరాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ): ఢిల్లీలో ఐదు రోజులు ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏం తెచ్చారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ పర్యటన సందర్భంగా రేవంత్‌రెడ్డి జిల్లాకు ఏం చేశారని నిప్పులు చెరిగారు. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్‌లోని ఎంజీఎం దవాఖాన మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం అత్యాధునిక హంగులతో సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. దవాఖాన నిర్మాణ అంచనాలు ఎందుకు పెరిగాయని ప్రశ్నించిన సీఎం రేవంత్‌రెడ్డి, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 4300 కోట్లు ఎందుకు పెరిగాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాల్సిందిపోయి కొడంగల్ చుట్టుపక్కల నియోజకవర్గాలకు వెళ్లాల్సిన నీటిని తన నియోజకవర్గానికి దోచుకెళ్తున్నారని ధ్వజమెత్తారు. ఇందుకే ఆ ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఇతర నియోజకవర్గాలను, తన నియోజకవర్గ ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి భ్రమింపజేస్తున్నారని ఆరోపించారు. కొడంగల్ బిడ్డనని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ఐదేండ్లు ఎంపీగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని, క్యాంపెన్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న సమయంలోనే కొడంగల్ నుంచి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన విషయాన్ని పొన్నాల గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే తన పాత చరిత్రను మరచిపోవద్దని, ఆరోపణలు, దూషణలు మాని పరిపాలనపై దృష్టిసారించాలని సూచించారు.

ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

'ప్రొటోకాల్ ఉల్లంఘనుల'పై చర్యలు తీసుకోవాలి

- ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా
- ప్రభుత్వ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జెండాలపై అభ్యంతరం
- ఆ మాత్రం తెలియకుండా సీతక్క మంత్రి ఎలా అయ్యారో!
- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కుమ్రం భీం ఆసిఫాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క ఆదివారం జిల్లాలో పలు అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాలు చేసిన సంగతి తెలిసిందే. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రొటోకాల్ లేని వ్యక్తులకు అధికారులు ప్రాధాన్యమిచ్చారు. దీనిని నిరసిస్తూ సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కోవ లక్ష్మి ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ జెండాలు ప్రదర్శించడం, అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వప్రసాద్, శ్యాంనాయక్‌ను అధికారిక కార్యక్రమాలకు అహ్వానించడం, ప్రారంభోత్సవాలు చేయించడంపై ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి ధ్వజమెత్తారు. కనీసం ప్రొటోకాల్ గురించి తెలియని సీతక్క మంత్రి ఎలా అయ్యారోనని ఎద్దేవా చేశారు. అధికారులు ఇక ముందు ప్రొటోకాల్ గురించి తెలుసుకొని ప్రవర్తించాలని సూచించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు.

పీసీసీ అంటే పెద్ద క్రెడిట్ చోర్

- కంటోన్మెంట్ విలీనం, ఫాక్స్‌కాన్, 'సీతారామ' పనులు బీఆర్ఎస్‌వే
- చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.. చెప్పకొనేది రేవంత్ ప్రభుత్వం
- మోతీలాల్ ప్రాణం కాపాడండి
- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

తెలంగాణ భవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

హైదరాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ) : పీసీసీ అంటే పెద్ద క్రెడిట్ చోర్ అని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కొత్త నిర్వచనాన్నిచ్చారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యేందుకు రేవంత్‌రెడ్డే చక్రం తిప్పారని ఆయన అనుచరులు చేస్తున్న ప్రచారాన్ని చూస్తే ఆశ్చర్యం వేసిందని, హాస్యాస్పదంగా ఉన్నదని ఎద్దేవాచేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో క్రిశాంక్ మాట్లాడుతూ తెలంగాణకు ఫాక్స్‌కాన్ సంస్థను ఎంతో కృషి చేసి కేటీఆర్ తీసుకువచ్చి భూమిపూజ చేస్తే తామే తెచ్చామని, రేవంత్‌రెడ్డి మనుషులు ప్రచారం చేయడం మొదలు పెట్టారని చెప్పారు. సీతారామ ప్రాజెక్టును మొత్తం పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. భూసేకరణ చేసింది, అధికారులు, నిపుణులు, ఇంజినీర్లతో మాట్లడింది కేసీఆర్ అని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా స్మార్ట్‌సిటీ పనుల గడువు పొడగిస్తే, రేవంత్‌రెడ్డే పొడగించేలా చేశారని కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని చెప్పారు. జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ విలీనాన్ని కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకున్నదని, మోదీని తామే ఒప్పించామని ప్రచారం చేసుకుంటున్నదని, దేశవ్యాప్తంగా అన్ని కంటోన్మెంట్ బోర్డులను ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల్లో విలీనం చేయాలని కేంద్రమే నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. 2023 మేలోనే బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నట్టుగా కేసీఆర్ లేఖ రాశారని, కేటీఆర్ అనేకసార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర రక్షణ శాఖ మంత్రులను కలిసి కంటోన్మెంట్‌ను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారని గుర్తుచేశారు. బోర్డు భూముల విషయంలో మీటింగ్‌కు మల్కాజిగిరి ఎంపీగా అప్పుడు రేవంత్‌రెడ్డి హాజరేకాలేదని తెలిపారు.

గూండాలు, బౌన్సర్లతో పరామర్శలా?

నిరుద్యోగులు తిరగబడుతున్నారని భయపడి గూండాలు, బౌన్సర్లను పెట్టుకొని గాంధీ దవాఖానలో మోతీలాల్‌ను పరామర్శించేందుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెళ్తున్నారని క్రిశాంక్ విమర్శించారు. 'రేవంత్‌రెడ్డీ.. నీకు పాలన అంటే పట్టదా? పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీలు ఏమయ్యాయి' అని ప్రశ్నించారు. మోతీలాల్‌కు ఏదైనా జరిగితే కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదే బాధ్యత అంటూ హెచ్చరించారు. ఆయన ప్రాణం కాపాడాలని కోరారు. గ్రూప్- 1 మెయిన్స్‌కు 1:100 అవకాశం కల్పిస్తామని గతంలోనే కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. క్రెడిట్ కోసం రేవంత్‌రెడ్డి ఆరాటపడుతున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును కూల్చేయండి

మొదటిపేజీ తరువాయి...

పట్టణంలోని సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 'నల్లగొండలో ప్రభుత్వభూమి స్వాధీనం చేసుకొని బీఆర్ఎస్ ఆఫీస్‌ను అనుమతి లేకుండా కట్టారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా నిర్మిస్తే ఎలా? దాన్ని వెంటనే కూల్చేయండి' అని కలెక్టర్ నారాయణరెడ్డికి ఆవేశంగా సూచనలు చేశారు. 'కమిషనర్ ఎక్కడ ఉన్నావ్.. దీనికి అనుమతి ఉన్నదా? లేకుంటే కూల్చేయాలి కదా!' అనడంతో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ స్పందిస్తూ ఇప్పటికే రెండు సార్లు నోటీసులు ఇచ్చామని, రిప్లై రాలేదని బదులిచ్చారు. దాంతో మరో రెండు, మూడు సార్లు నోటీసులు ఇచ్చి కూల్చేయాలని కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఆ తర్వాత అక్కడే ఉన్న కలెక్టర్‌కు చెప్తూ 'నోటీసులు ఇవ్వండి.. ఇది పద్ధతి కాదు కదా.. అనుమతి లేకుండా ఎలా కడతారు? రూ.వంద కోట్ల ఆస్తి అది. వెంటనే యాక్షన్ తీసుకోండి. మినిస్టర్ చెప్తే గవర్నమెంట్ చెప్పినట్టే లెక్క. నీ డ్యూటీ నువ్వు చెయ్యి' అని వ్యాఖ్యానించారు. 'వాళ్లకు(బీఆర్ఎస్) భూమి కావాలంటే ఊరి బయట ప్రభుత్వ భూములు ఎన్నో ఉన్నాయి కదా.. అక్కడ దరఖాస్తు చేసుకొంటే ఇస్తాం.. అక్కడ కట్టుకొమ్మని చెప్పండి ఆఫీస్‌ను' అని అన్నారు.

నల్లగొండ జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం

ప్రభుత్వం అనుమతి ఇచ్చాకే..

నల్లగొండ నడిబొడ్డున ఇతర రాజకీయ పార్టీలు గతంలోనే ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనే జిల్లా పార్టీ కార్యాలయ భవనాలను నిర్మించుకున్నాయి. కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, టీడీపీ, సీపీఎం, సీపీఐకి ఏండ్ల తరబడి సొంత కార్యాలయ భవనాలు ఉన్నాయి. ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సొంత కార్యాలయం లేదు. దీంతో జిల్లా కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా హైదరాబాద్ రోడ్డులో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించాలని అప్పటి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దాంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అప్పటి అధికారులు బీఆర్ఎస్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించి స్వాధీనపరిచారు.

నిబంధనల ప్రకారమ